J. U. VEERASWAMY SONS,
JAGGERY & OIL MERCHANTS,
RAJAHMUNDRY.

# పరుసు—నరసు

శ్రీ లింగరాజు

పరుశురామయ్యకి, స్నేహితుడురామేశం. అవ్వాళ మధ్యాహ్నం పూరీ ప్యాసింజరుకు వస్తాను, అని వ్రాసిన ఉత్తరం చదువుకొనేటప్పటికి, గుండెలు ఒక్కసారిగా ఉప్పెనవస్తుంది, లేకపోతే జపానువాళ్ళు బాంబులు వేస్తారంటే....ఎల్లా వుంటుందో అల్లా భయపడిపోయేయి,

ఎల్లా ఈగండం గడుస్తుందా? అని పీక్కుపోయేడు.

రామేశానికి పరసుభార్య నరుసుకి ఆర్నెల్ల క్రింతం ముక్కామలనుండి పలెవలాకుదగ్గరకు బండి కట్టించుకు వస్తుంటే, దారిలో అవిడిదగ్గర కాలవగట్టు కోసుగా వుండంమూలాన్ని, ఎదురుగా వచ్చే మోటారునుచూచి బెదిరిపోయి, ఎద్దుబండి బరకంలోకి లాగెయ్యడానికి ప్రయత్నం ఉల్టా సీదా అయిపోయి, బలమైన గాయం తగిలిందని, దానివల్ల ఆక్షణంనుండీ మాటా పంతీలేక, పూర్తిగా మొదట్లో మూగతనం రావడం, తర్వాత క్రమేణా చెవుడుకూడా ఆక్రమించుకొని, ఇంట్లో తుమ్మదుంగ వున్నట్లే, వుండిపోయిందన్న సంగతి తెలియనేతెలియదు.

నిజంగా స్నేహితుడు, చాలాకాలం అయ్యింది చూచిపోదాం అన్నపంధాలోనే రామేశం ఉత్తరం రాసేడు....కాని పరసు మాత్రం, 'ఏదో....మూగవానితో కాపురం చేస్తున్నావు....అని వెక్కిరించడానికే వస్తున్నాడని' అనుకొన్ని మొదట్లో. తర్వాత తర్వాత, రామేశం ప్రవృత్తి జ్ఞాపకంవస్తే దాన్ని మరచేపోయేడు,

అల్లా ఆరింటికి బండిదిగడంతోటే, తను ఆర్నెల్లనుంచీ సంపాదించుకొన్న మూగభాషతో రాత్రికి' రామేశానికి ఇష్టం కనుక పెసరపప్పుపచ్చడి, వంకాయి ఉల్లిపాయికారంతోకూర, ఉల్లిపాయిలపులుసు,. అని చెప్పేసి....షికారుకు వెళ్ళిపోయేరు.

ఆ పార్కులో కూర్చున్నంతసేపూ ఏదో చిన్నప్పటి స్కూలుదినాలు, కందపిలకను ఏడ్పించడాలు, పిళ్లేకి దూలగొండిరాయడం, లింగం డబ్బాని ఏడ్పించడం....ఎన్నో దొర్లిపోయేయి,

*   *   *

'ఒరేయి నీకు పట్టుపంచ అక్కర్లేదుకా....కాళ్లకడుక్కోరా....అనేసి పరసు చెంబూ నీళ్ళు అందిచ్చేసేడు.

వాడు 'లేదురా....అయినా....మీ ఆవిడ ఆచారం....అంటూనే ప్రక్షాళనం చేసేడు.

ఆవిడ అండంతో ఓసారి గతుక్కుమన్నాడు పరసు కాని....

లోపలికి ఇద్దరూ వెళ్ళేరు....అన్నీ వడ్డించేసి, నెయ్యి, పెరుగు, వగైరా విస్తరిదగ్గరే పరచిఉన్నాయి.

నువ్వు పైనకూర్చోఅంటే నువ్వు అనుకొని ఆఖరుకు రామేశం ప్రధమస్థలమే ఆక్రమించేడు.

పరసు సాధ్యమైనంతవరకు తనభార్య మూగది అని తెలియకూడదు....తెలిస్తే....ఏదో న్యూనతబాధిస్తుంది....అన్న వూహలోనే....తనభార్యకి అన్ని జాగ్రత్తలుమొదట నేర్పేడు....

రామేశానికి వంకాయకూరలో ఉప్పు ఎక్కువే అవడంవల్ల ఒక్క పెసరపప్పు పచ్చడితోటే....ఆవురుమంటున్న ఆకల్ని నింపుకోవాలి అన్నపంధాలోనే వాయ కల్పేడు....కాని ఒడ్డించిన పచ్చడి సరిపోలేదు....

కొచ్చింది. అందులోనూ అడక్కుండానే విస్తట్లో ఓ రెండుకాయలున్నా మరో మూడుకాయిలు, 'వద్దు వద్దంటున్నా వేసెయ్యడం....రామేశానికి....'ఏమిటిదీ' అన్న ఆశ్చర్యం కొంచెం చూచాయగానే కల్గించింది....

నెమ్మదిగా పెసరపప్పు పచ్చడండీ అన్నాడు.

కాని నరసు ఈ ప్రపంచకంలో మనిషి కాక....భర్త చెప్పినట్లుగానే పులుసు గంగాళం తర్వాత తీసుకొచ్చేసి....గిన్నెలు పూర్ణంగా నింపేసింది.

ఆ నింపడంతో 'ఇదేమివడ్డనరో' అనే ధ్యామనుకొన్నాడు కాని....

అల్లాగే....పావుగంటవరకూ .... ఉండిపోవలసివచ్చింది .... మొహమాటంచేత....పరసు....రామేశం....కొత్త కొత్త అన్నం కొరకడంచూచి, సరిగ్గానే వుందనుకోడం వల్ల ....అస్తమానూ భార్యకేసిచూస్తూ ఏం పుట్టిముంచేస్తుందో అన్నభయంతోనే....ఉండిపోయేడు.

ఎల్లాగో....మారురాకుండానే .... సరిపడీ సరిపోని పచ్చడీ అన్నం....తినేశాడు....అల్లా ఆఖరిముద్ద నోట్లోపెట్టుకొనేసరికి .... ఇల్లా నరసు పచ్చడితెచ్చి 'ఓపిసె....వేసినట్లుగానే విస్తట్లో పడేసింది.

ఓసారి కడుపులో సగం చాలినపచ్చడి పేవుల్ని లెఖ్ఖపెట్టింది.

అల్లాగే మజ్జిగ దగ్గరకొచ్చేడు....పోసుకొన్నారు.....

కాని....నరసు....భర్త ఆఖర్ను పచ్చడి వెయ్యమన్నాడో లేకపోతే కూరెయ్యమన్నాడో, పులుసుపొయ్యమన్నాడో తెలియక....వరసాగ్గా, అన్నీగిన్నెలు తెచ్చేసి....ఇంతంతవేసేసింది.

పరిషేచకం పట్టేటప్పుడు....ఉప్పుమాట తాక్కున జ్ఞాపకంవస్తే నరసు బుట్టపుచ్చు

ఈపనితో పరసు చచ్చేపోయేడు.

రామేశం ఉక్కిరిబిక్కిరై .... దొడ్లో చెయికడుక్కునేటప్పుడు ఓరేయ్ ఏమీ అనుకోకు....నీ భార్యకి చెవుడా? మూగా, లేక పెంకితనమా? వెర్రా? అని అడిగేసేడు.

దాంతో దిగనారుగా అయిపోయి.... సావిట్లో తామలుపాకులు నములు్తూ....ఉన్నదంతా చెప్పేసేడు.

రామేశం....నిజంగా ఎంతో నొచ్చుకొన్నాడు కూడాను....తనకి తోచినన్ని 'సజషన్స్' ఇచ్చేసి మర్నాడు ప్రొద్దున్నే గూతురు పేసింజరు ఎక్కేసేడు రామేశం.

పరసుకు వల్లమాలినకోపం వచ్చింది కాని....ఆర్నెల్ల నుంచీ పడుతున్న తన కష్టాలు....మానుకోబోయి అంటే మాసేపోయింది ఆతలంపు.

* * *

అవ్వాళ ప్రొద్దున్నే సరంబీమించి సరుగుడు కర్రలుతీసి దొడ్లో నీళ్ళ గదులోకి మోసికెడుతుంటే వంటిట్లో నీరుపారి నాచు కట్టిన చప్టామీంచి దబుక్కున జారిపడ్డాడు పరసు,

ఆ జారిపడ్డంలో కాస్త మడిమ తప్పగా పడ్డంతో బెణికింది.

దాంతో లోపలనున్న నరసు....అల్లాగే వుండిపోవడంతో .... ఓసారి మర్చిపోయి పరసు....ఉడికిపోయేడు....ఆ కోపంతోనూ, కాలి సలుపుతోనూ, దేకు్కుంటూనే....సావిట్లోకి వచ్చేడు.

భోజనాలగది దాటేటప్పుడు, యధాలో పంగా నరసు వెనక్కు వోసారి తిరగి భర్త అల్లా కుంటుకుంటూ వెళ్ళడంతో, చెక్కసేడు గీసుకుపోయిందో, లేకపోతే, బెణికిందో అనుకొనే....ఖంగారు పడింది.

పరసు తనంతటతానే నెయ్యిఅలమారు దగ్గరకెళ్ళి నెయ్యి మర్దనాచేసుకొందామన్న భావంతో సగం దూరం వచ్చేడుకాని....ఇక బాధ కొంచెం ఎక్కువగా వుండడం, కాలు పట్టిచ్చెయ్యడంతో అక్కడే కూలిపోయేడు.

అల్లా చూచిన భర్తస్థితి నరసుకు దేన్నో తట్టించేసింది. ఆపళంగా ఆరేసినబట్టనేనా తలంచకుండా, కిరసనాయిలుడబ్బా దగ్గరున్న ఆముదండబ్బాకోసం వెళ్ళి, గబగబా పరుగెత్తుకొనే డబ్బా తీసుకొచ్చిపెట్టేసింది.

ఒళ్ళు రాజుతున్నకోపంలో ఆ ఆముదం డబ్బా చూచేటప్పటికి, ఉగ్గూపాలతో తెమడ్డం కాదు....నవరంధ్రాలు మూసేసినట్టేఅయ్యింది పరసుకు.

ఇల్లా పెట్టెయ్యడంతో అల్లా గుడ్డతీసుకు రాడానికి కొట్టు గదిలోకి వెళ్ళింది నరసు,

"ప్రాణం కొరుక్కుతినేస్తుంది, ఈ ముండ చచ్చినా బాగుండుననుకొని పళ్ళు, కొరుక్కుంటూ ఆడబ్బా ఎత్తేసి, ఆకొట్టు గదివేపు విసిరేస్తే, నేనేంజేసేను నిన్ను అని ఆముదం అంతా నున్నటిగచ్చుమీద ఏడ్చి కన్నీళ్ళు పోసుకొన్నట్లే ఒలికింది.

దాంతో పూర్ణతృప్తేపడ్డాడు పరసు.

గుండెలు గబుక్కున తొందర్లో ఓకోక చింపబోయి, గట్టికోకనే చింపేసి .... ఉరుక్కుంటూ ఇవతల కాలుపెట్టి రెండోకాలు ఆనకుండానే పరిగెత్తేద్దాం అన్న వుద్దేశ్యంలో పనిచేస్తుంటే....జర్రున ఆ ఆముదంలోజారి ....భళ్ళున...పడిపోయింది....ఆపడ్డంలోనూ గదిగోడ, గడపకూడా గటిగానే తలకాయికి దెబ్బతగిలేయి.

ఉలిక్కిపడ్డాడు .... బిందెడు నీళ్ళు పైనుంచి ఎత్తేసినశబ్దం అయితే పరసు....

క్షణికంవరకూ....భార్యాస్థితిచూచి........ కంగారేపడిపోయి చేష్టలుడిగిపోయేడు.... అల్లాగే లేస్తూ....

ఇంతట్లోకే నరసూ....తలకాయి గట్టిగా పట్టుకొని 'అబ్బా!' అని ఓసారి అనేసి....మూలిగింది.

ఒక్కసారిగా పరసు....పీయూషణం తాగినట్లే అయ్యేడు. ఆ కాలినొప్పిబాధ ఆర్నెల్ల నుంచీ ఒక్కముక్కయినా విననివాడు ఆవిడ అల్లా అండంతో....మర్చిపోయి .... పరిగెత్తేడు.

ఆ సంతోషంలో కాలూమూల్గడం మర్చిపోయింది.

చిన్నప్పటినుండి అసహ్యమైన ఆముదంలోనే కూలబడుతూ....! 'ఏమిటి నరసూ....; అంటూనే తలకాయి తనచేతుల్లోకి తీసుకొన్నాడు.

'గట్టిగా తగిలిందండి....దెబ్బ' అంది....

అంతే దివ్యలోకం చవిచూచేడు.

తర్వాత రెండురోజుల్లోనే కాలునొప్పి మాయమైపోయింది.

ఆ రాత్రిళ్ళు ఏదో హృదయవీణ కొత్త స్వరాలు పల్కించినట్లయ్యింది పరసుకు.

* * *

కాని మళ్లా సంవత్సరం తిరిగేటప్పటికి పరసూ, నరసూకూడా చంటివాడ్ని ఎత్తుకొని ....నేనుపెడతానంటే నేపడతాను ఆముదం అని సరదాగా దెబ్బలాడుకొనేవారు.

రామేశం పొర్పుచెప్పుకొని వెక్కివెక్కి నవ్వుకుంటారు.

విచిత్రం అంటారా? ఘటన అంటారా? కర్మపరిపక్వం అంటారా? లేక పెద్ద వైద్య గ్రంధాల్లోంచి దానికి కారణంగా ఇరవై అక్షరాల పేరుచెపుతారా?

ఏమంటారు మహాశయులారా?

# దంప

శ్రీ కృ. రం. నరసింహం.

అసలు ఆమెపేరు యేదో మనకి తెలీదు. ఆమె పెనిమిటి హిందీ వ్యామోహంతోనో మరో కారణంతోనో "ప్యారీ" అని పిలుస్తుంటాడు, అంచేత మనమూ ప్యారీ అనే వాడదాం. ఆమెకి పద్దెనిమిది యేళ్ళుంటాయి. శరీరచ్ఛాయ కాస్త గులాబీ మిశ్రితమైన గేదంగి పూరంగు. దానిమీద గోషా పోసున్నితమైన తెల్లరంగు కోటింగు వేసింది. అవయవాలన్నీ లభ్యమైనవరకు తీర్చి దిద్దినవిధంగా వున్నాయి. ముట్టుకుంటే కందిపొయ్యేలా వుంది శరీరం. ప్రయత్నపూర్వకంగాచేసే మేకప్ అంతా సగం సగం-అంటీ అంటకవుండడం ఆమె సౌందర్యాన్ని శతగుణంగానో, సహస్రగుణంగానో చేస్తూ వుందంటే అతిశయోక్తికాదు.

పుట్టింటినించి ఆమె తెచ్చుకున్న ప్రియ వస్తువుల్లో చాందీ ముఖ్యమైనది. చాందీ అంటే ఆ పావురానికి ఆమె పెట్టుకున్న ముద్దుపేరు. దాని జోడుపక్షి గతించడంవల్ల దానిమీది ప్యారీ ప్రేమ కరుణగా మారింది. యింట్లో యేదైనా పనిచేస్తూవున్నప్పుడూ లేనప్పుడూకూడ అది ఆమెవెంట వుండాలసిందే. ఆమె యెక్కడకూచున్నా అది ఆమెచుట్టూ తిరుగుతూ కేరింతలుకొడుతూ వుండేది. ఆమె తానుతినే ప్రతిపదార్థమూ ముందు దానికి రుచిచూపిగాని తినదు. ఆ యిద్దరి దోస్తీకి రాత్రింబవళ్ళ భేదంలేదు.

తనభార్య అస్తమానం దాంతో పొద్దు పుచ్చుతూ వుండడం యింటియజమాని (అంటే) ఆమె పెనిమిటికి సరిపోకుండా నచ్చింది. రెండుమూడు తడవలు కూకలువేశాడు కూడా. అయినా ఆమె ఆకూకలకి అంత ప్రాధాన్యం యివ్వలా. దాంతో ఆడుకోవటంతోనూ, దాన్ని నిమరడంతోనూ, దాని గుణగణాల్ని గురించి పొరుగింటి అమ్మలక్కలు ఊసుపోక వచ్చినప్పుడు పొగడడంతోనూ గంటలు నిమిషాలుగా జరిగిపోతున్నాయి ప్యారీకి.

పండగ రోజు వచ్చాయి. వూరంతా విందులతోనూ వుత్సవాలతోనూ మునిగి తేలుతూంది, యెక్కడచూచినా వింత వింత సామాన్లే! యెందుచూచినా రంగు రంగుల వస్త్రాలే! పొకచోచూచిన కంటితో మరో చోటు చూడ్డానికి లేకుండా వుంది.

ఆ రోజు ముఖ్యమైన పండగ—దసరాకు విజయదశిమి వంటిది. గొబ్బి పండక్కి సంక్రాంతి వంటిది. దేవతల్నీ, పితృదేవతల్నీ సర్వవిధాలా తృప్తి పరిచేరోజు. నాస్తికులుసైతం కోటల్లో పోమనిషికి యింత అన్నంపెట్టి ఆత్మతృప్తి పొందే రోజు.

ఆనాడు తన ప్రియతమ స్నేహితురాలి మధ్యనూ, ఆమె భర్తమధ్యనూ నిలబడి, చాంది తనప్రాణాల్ని వొదిలింది. తన రక్తాన్ని ఆస్వాదించి తన ప్యారీనీ—ఆమె భర్తనూ ఆచంద్రార్కంగా రక్షించమని అది భగవంతుణ్ణి ప్రార్థించిందీ లేందీ—ఆ ప్రార్థన్ని విని, దేవుడు తలవూపిందీ లేందీ మనకుతెలీదు యీనాటిగ్గూడా. చాందీ మాత్రం మరి యీ లోకంలోలేదు.

ప్యారీ స్వహస్తాల్తో చాందీ మాంసాన్ని మసాలాతోచేర్చి, వాసన చూచినంతమాత్రాన దేవతనోటా, పితృదేవతలనోటా వూటలూరే విధంగా తయారుచేసింది పులావ్. భార్యాభర్తలూ ప్యారీ తమ్ముడూ వొకచోట కూచోని లొట్టలువేస్తూ ఆరగించారు. పండగతిండి యెక్కువై కడుపునొప్పితో విలవిల్లాడుతూ భారంగా విధిలేక వెళ్ళిపోయింది. పాపం! యింకసంవత్సరానిగ్గాని రాదు.

తెల్లవారింది. చాందీలేనియిల్లు శూన్యంగా

తెచ్చి నప్పట్నుంచీ యెన్ని పావురుగాండ్ల నోళ్ళనుంచో, యెన్ని డేగలనుంచో, యెన్ని గద్దలనుంచో స్వయంగా ప్రాణం రక్షించింది చాందీని ప్యారీ. యెన్నిగండాల్నో దాటించింది; చివరికి సొంత తమ్ముడుకూడా దాన్నిముట్టుకుంటే వోర్చేదికాదు. అలాంటి స్నేహితురాలు బలవన్మరణం కాదు—కాదు భగవత్ప్రీతికరమైన మరణం పొందింది. యిహ దానికి పునర్జన్మంవుంటదు. ప్యారీ గతాన్ని మరచిపోయ్యే ప్రయత్నంచేసింది. దాన్నిగురించి చింతించడం అపరాధం కాబట్టి ఆమె కుసుమకోమల శరీరంలోవుండే మనస్సు యెన్నో సమాధానాలు చెప్పుకొని తృప్తిపడే ప్రయత్నంచేసింది. కాని, దాన్ని తానే స్వయంగా పచనం చెయ్యడం తోచినప్పుడు ఆమె అప్రయత్నంగా కొన్నాళ్ళు వులికిపడుతూకూడ వచ్చింది.

రోజులు గడిచిపోతున్నాయి. వొహనాడు ప్యారీయింట్లో కిటికీలూ గవాక్షాలేని నాలుగు గోడలగదిలో కూచోని, ఆగుడ్డివెలుతుర్లో యేదో చదువుకుంటూవుంది. ఆమె తుంటరి తమ్ముడు బడినించి రొజుకుంటూవచ్చాడు. విప్పారిన కళ్ళతోచూస్తూ "అక్కాయీ చెప్పుకోచూదాం నా బలపాలపెట్టెలో యేమున్నాయో?" అంటూ పుస్తకాలసంచీలో నుంచి వొచిన్న కార్డుబోర్డు పెట్టెను తీసి చూపాడు.

"చూడకుండా యెలా చెప్పడం? చూపించు యేమైందీ చెబుతా" అంది ప్యారీ చదివేపుస్తకం మధ్యవ్రేలుంచి మూస్తూ. "ఓహో చూపితే నీవే చెప్పాలాయేం? నాయిన్నమ్మకూడా చెబుతుంది" అయితే చెప్పలేక నీవు వోడిపొయ్యావన్నమాట, "యిలా" అంటూ నెత్తురుముద్దల్లాటి రెండు పిచ్చుక పిల్లల్ని పెట్టెమూతలాగి చూపుతూ, తాను చేసిన ఘనకార్యానికి గంతులువెయ్యసాగాడు "యే—హే—ఓడిపొయ్యావులే" అని పలు